


# ప్రాయశ్చిత్తం

మాధవ్

ఆకాశం నిండా దట్టంగా మబ్బులు కమ్ముకొన్నాయి రామారావు ముఖం నల్లబడటం ఆరంబమయింది చినుకులు ఒక్కటొక్కటే పడటం మొదలుపెట్టినయి

బడినుంచి యింటికి తిరిగి వస్తున్న రామారావుకు ఒకొక్క చినుకు ఒకొక్క ముల్లులాగా గుచ్చుకొంటున్నది

ఆదరా బాదరాగా నడుస్తున్నాడు ముఖంమీదనుంచి కారుతున్నది వాననీళ్లో చెమటో తేడా తెలీటంల్లేదు వాన జోరు పెరిగింది

అంతలో పెటపెటార్భావంతో ఓ ఉరుము చెంపమీద దెబ్బ పడట్లు రామారావు ఉలిక్కిపడ్డాడు ఓ పెద్ద మెరుపు కాదు విద్యుల్లత కాదు లతమాత్రమే

లత రామారావు బార్య ఉప్పెనలో చచ్చిపోయిన వేల మందిలో ఆమె కూడా ఒకతె

లత పోయింది మొదలు వానన్నా వరదన్నా తుపానన్నా ఉప్పెనన్నా రామారావుకు ఒకటే బయం ఆందోళన

గబగబా ఇంట్లోకి వచ్చి తలుపువేసికొన్నాడు బంగాళాఖాతంలో వాయగుండం ఏర్పడటంవల్ల వచ్చే 48 గంటల్లో కోస్తాతీరంలో బారి వర్షాలు పడవచ్చు తీరప్రాంతాల్లో రెండు మీటర్ల ఎత్తయిన అలలు రావచ్చు రేడియోలో ఒకటే హెచ్చరికలు

రామారావు మనస్సులో అప్పుడే అల్లకల్లోలం ప్రారంబమయింది లత పోయిన సంవత్సరం కూడా ఇలానే హెచ్చరికలు వచ్చినయి ఇళ్లు ఖాళీచేసి ఎత్తయిన ప్రాంతాలకు పొమ్మని రేడియోలో ఒకటే హోష

తుపాను వచ్చినప్పుడల్లా ఇళ్లు వదిలిపెట్టిపోతే ఇక ఊళ్లో ఉన్నట్లే' సంవత్సరానికి వానాకాలంలో పది మాట్లన్నా తుపాను హెచ్చరికలు ఉంటయ్యాయె

సముద్రానికి మూడు మైళ్లల్లో ఉంటుంది రామారావు పనిచేసే వూరు మూడు మైళ్లు ఇంకో పక్క నడిస్తేగాని ఓ రోడ్డు తగలదు ఎండాకాలంలోగాని ఆ రోడ్డుమీద బస్సులు తిరిగేవికాదు వానయినా వరదయినా ఊళ్లోవారందరూ పిల్ల బిడ్డ గొర్రె మేకలను కనిపెట్టుకొని ఊళ్లోనే ఉండేవారు

క్రిందటి తుపాను – ఉప్పెనలో రామారావూ, లతా అందరిలాగానే ఇంట్లోనే ఉన్నారు ఆ ఉపద్రవం రామారావుకు గుర్తుకు రాసాగింది ఆ రోజున తుఫాను ఉధృతమైంది తాటాకు కప్పు ఇల్లు కురవటం ప్రారంబించింది ఇంతలో పెనుగాలి కప్పుసగం ఎగిరిపోయింది ఇంటిముందు కాలవలాగా నీళ్లు ప్రవహించటం మొదలుపెట్టినయి

నీటిమట్టం పెరగటం ప్రారంబించింది ఇంటి మట్టిగోడలు కదులుతున్నట్లుగా అనిపించింది ఇంట్లోనుంచి బయటికి వచ్చారు అంతా అందకారం ఓ మెరుపులో ఊరంతా నీటిమయంలాగా కన్పించింది నీటిమట్టం రొమ్ములవరకు వచ్చింది ఎక్కడికి వెళ్లాలో' తోచలేదు ఆ కుగ్రామంలో అన్నీ మట్టి కొంపలే ఓ రామాలయం మాత్రం రాతికట్టడం అదే వెళ్దామని బయలుదేరారు రామారావు, లత

నీరు బుజాలదాగా వచ్చింది ఇప్పుడు కొట్టుకుపోతున్న ఇళ్లకప్పు తాటాకులు రపీమని వచ్చి ముఖాన్ని కొట్టినయి ఆ తాటాకులను పక్కకు నెట్టటానికి ప్రయత్నంచేసే లోపల లత కన్పడలేదు తను ప్రక్కనే ఉన్న తాటిచెట్టు ఎక్కేశాడు పది అడుగుల దూరంలో, మెరుపుకాంతిలో, తన లత కొట్టుకుపోతూ కన్పించింది తను అలా చెట్టును కర్చుకొనే తెల్లవార్లూ గడిపాడు మరుసటిరోజు మధ్యాహ్నానికిగాని నీటిమట్టం తగ్గలేదు క్రిందకి దిగి వచ్చి చూస్తే ఊరు నామరూపాలు లేకుండా కొట్టుకు పోయింది ఇళ్లు ఉన్నచోట మట్టిదిబ్బలు అక్కడక్కడా రోళ్లు మాత్రం కన్పడినయి – ఎక్కడ చూసినా పశువుల కళేబరాలే ముళ్లపొదల మధ్యలో మానవ శవాలు ఊళ్లో చాలామంది రామాలయం కూలటంవలన చచ్చిపోయారని తర్వాత విన్నాడు సముద్రం పొంగి కొన్నివేల మందిని పొట్టన బెట్టుకొంది

ఉప్పెన వచ్చిన ఏడాదిలోగా అంతా మళ్లీ సాఫీగా జీవనం సాగించటం మొదలుపెట్టారు ఉప్పెన పుణ్యమా అని పాతవూరి స్థానంలో కొత్త వూరు వెల్సింది ఇప్పుడు అన్నీ డాబాలే తాటాకు కప్పు ఇళ్లులేనేలేవు తారురోడ్డు వచ్చింది బస్సులు నడవటం మొదలుపెట్టాయి కరెంటు వచ్చింది రామారావు పనిచేసే బడికి కొత్త బవనం ఏర్పడ్డది రామాలయాన్ని కూడా పునర్నిర్మించారు ప్రబుత్వం ఓ వైద్యశాలను కూడా తెర్చింది పొలాలన్నీ మళ్లీ కళకళలాడుతున్నయి బార్యలు పోయినవారు దాదాపు

అందరూ మళ్లీ పెళ్లి చేసికొన్నారు - ఆడదిక్కు లేకపోతే సంసారం జరుగదని

కాని రామారావు జీవితంలో మాత్రం కొత్త చిగుళ్ళు ఏమి తొడగలేదు

లతను మర్చిపోలేక పోతున్నాడు

లత లేకపోతే తానివాళ బ్రతికి ఉండేవాడా? తనకు ప్రాణంపోసిన లతను వదిలేసి తన ప్రాణం కాపాడుకోవటానికి ఉప్పెనలో తాటిచెట్టు ఎక్కి కూర్చున్నానే అనే బాధ మనస్సును తొలిచి వేస్తున్నది

కాపురం చేసిన ఐదేళ్లలో తను లతకేమన్నా ఊరట కల్గించాడా?

తనకు మూత్ర పిండాల వ్యాదివస్తే లత తల్లడిల్లడింది తన పుట్టింటివారు ఇచ్చిన సుక్షేత్రమైన రెండెకరాల మాగాణి భూమి అమ్మి డబ్బు ఇవ్వటమే గాకుండా తన మూత్రపిండాన్ని దానంచేసి రామారావును బ్రతికించుకొంది లత

మీరులేని బ్రతుకు నాకెందుకండి అంటూ మూత్రపిండాన్ని ఎవరి దగ్గరో కొంటానంటే ససేమిరా ఒప్పుకోక అపరేషను దియేటరులోకి నిశ్చింతగా వెళ్లింది

తాను వద్దన్నా వినకుండా వ్రతాలు నోములు ఉపవాసాలు చేసేది నా పసుపు కుంకుమలు నాల్గుకాలాలపాటు నిలవటానికి నే చేస్తే మీరు వద్దనకండి అనేది

లత ఎంత చాకిరి చేసేదో ఇప్పుడు అర్ధమవుతున్నది ఉదయం ఐదు గంటలకు లేస్తే, రాత్రి పది గంటలదాకా ఏదో పనిలో ఉంటునే ఉండేది

బావిలో నీళ్ళు తోడటం పాచిపని అంట్లు తోమడం బట్టలు ఉతికి ఆరేయటం కట్టెల పొయ్యిమీద వంట చేయటం - ఒకటేమిటి సమస్తమూ లతే చూసి కొనేది

ఉదయాన్నే లేచి ఆలస్యంగా వచ్చే దినపత్రిక

# ప్రాయశ్చిత్తం

చదువుకొని భోజనంచేసి బడికి వెళ్లటమే రామారావు పని ఇంటిపని అంతా ఆడవాళ్ల బాద్యత అని అనుకుంటూ ఉండేవాడు.

ఇప్పుడనిపిస్తున్నది తను లతకు సహాయంచేసి ఉండాల్సిందని తనకు ఎప్పుడూ ఏదో శలవులే దానికి తోడు సిక్‌లీవు క్యాజువల్‌లీవు సంవత్సరంలో సగంరోజులు బడికి వెళ్లి పాఠాలు చెప్తే గొప్పే

మరి లత? విరామ మెరుగకుండా 365 రోజులు పనే ఆమె విశ్రాంతిని గుర్ఫించి తనెప్పుడన్నా ఆలోచించాడా?

తనకు తలనొప్పి వస్తే అమృతాంజనం రాసేది జ్వరం వస్తే తనకు వచ్చినట్లు బాదపడేది కాళ్ళు నొప్పులుగా ఉంటే కాళ్ళు పిసికేది

తానెప్పుడైనా ఆమె బాదల్లో పాలుపంచుకొన్నాడా?

ఓ రోజు గాజు గ్లాసు పగలేస్తే అన్నం తింటున్నావా? గడ్డి తింటున్నావా? కాస్త జాగ్రత్త ఉండక్కరలేదూ? అని తను గదీమితే కళ్లనీళ్ళు పెట్టటం తప్ప ఎదురుకూడా చెప్పలేదు లత

రామారావు కాఫి తాగే పింగాణి కప్పు పగలేసిన రోజున, పగిలితె పర్వాలేదు లేండి అసలే ఇక్ష్వాకు కాలంనాటిది అని లలిత అన్నదే!

ఒక వార పత్రిక కావాలని కూడా అడిగేదికాదు తాను బడికి వెళ్లిం తర్వాత దినపత్రిక పక్క వాళ్లింట్లో ఇచ్చి వారపత్రిక అప్పుగా తెచ్చుకొనేది

గత జీవితమంతా స్ఫురణకు వచ్చి రామారావు కళ్ల వెంబడి నీరు కారింది

లత తనతో సజీవంగా ఉన్నన్నాళ్ళు ఆమెను తనెప్పుడూ సిరియస్‌గా తీసకోలేదే! చనిపోయిన తర్వాత అనుబంధం పెరుగుతున్నదేమిటా అని

ఆలోచించటం మొదలుపెట్టాడు

నేను తప్పు చేశాను గనుక అని బిగ్గరగా తనలోతానే అనుకొన్నాడు

ఉప్పెన రాత్రి లతకే చెట్టు ఎక్కడం తెలిస తనకు తెలీకపోతే ఎం జరిగి ఉండేది?

మీరు చెట్టు ఎక్కమన్నా ఎక్కనండి బ్రతికినా చచ్చినా కలిసి ఉందాం మీరు లేకపోతే లత వాడి కృశించిపోతుందండి అని తనను అంటిపెట్టుకొనే ఉండేది

కాని తనో తన స్వార్ధం చూసికొన్నాడు అందరు మగవారూ అంతేగామోలు! లేకపోతే ఉప్పెనలో తన వూళ్లోనే పురుషులకన్నా స్త్రీలే ఎక్కువ చచ్చిపోయి ఉండేవారా? చాలామంది పాత చొక్కా తీసేసి కొత్తది వేసికొన్నట్లు మళ్లీ పెళ్లిళ్ళు కూడా చేసికొన్నారే!

తన లత ప్రాణం కాపాడ గల్గి ఉండేవాడా? తెలీదు మనిషి పుట్టిన తర్వాత చచ్చిపోవడం ఖాయం ఏదో జబ్బుచేసో వయసు ముదిరో ఎవరన్నా చచ్చిపోతే కుటుంబ సభ్యులు నాల్గురోజులు బాదపడ్డా తర్వాత మర్చిపోతారు

లత విషయంలో అది నిజంగాదే! జీవితాంతం కల్సిఉంటామన్న పెళ్లినాటి మంత్రాలను మర్చిపోయి సంక్షోబం వచ్చినప్పుడు ఆమెను వదిలేసి తన ప్రాణాన్ని కాపాడుకొన్నానే ఇది ద్రోహం నిస్సందేహంగా ద్రోహం లతను కల్సికొని క్షమాపణ చెప్పుకోవాలి

కాగితం కలం తీసికొని ఉత్తరం రాయటం మొదలుపెట్టాడు జిల్లా కలెక్టరుగారికి ఓ చిన్న బడి పంతులు వ్రాయునది క్రిందటి ఉప్పెనలో నా శ్రీమతి లత కొట్టుకుపోయింది ఆమె పేర నాకు ఒక సైక్లోన్ షెల్టర్ (తుపాను వస్తే ప్రజలు తలదాచుకోవటానికి ఒక బిల్డింగు) కట్టించుదామని ఉంది కాని ఆ పని పూర్తి చేయగల మనశ్శాంతి నాకులేదు అందువల్ల నా ఇల్లు పది ఎకరాల పొలం ప్రభుత్వం పేర రాస్తున్నాను అవి అమ్మితే సుమారు రెండు లక్షల రూపాయలు రావచ్చు ఆ డబ్బుతో లతా స్మారక తుపాను శరణాలయాన్ని నిర్మించటానికి ఏర్పాటు చేయండి ఈ ఉత్తరాన్నే నా వీలునామాగా స్వీకరించండి నేను లతను కల్సుకోవటానికి పోతున్నాను

వాన జోరున ఎస్తూంది సముద్రహోష ఊళ్లోకి విన్పడుతూంది పెనుగాలికి చెట్లు గిలగిల కొట్టుకుంటున్నాయి

ఉత్తరాన్ని ఓ పాలిథిన్ సంచిలో పెట్టుకొని ఇంటినుంచి బయటకి వచ్చాడు రామారావు

ఉత్తరాన్ని పోస్టు డబ్బాలో పడవేసి సముద్రం వైపుగా పోయాడు రామారావు అల్లకల్లోలంగా ఉన్న సముద్రం లోపలికి పోతుంటె రామారావు మనస్సులో ఒక నూతన ప్రశాంతత ఎర్పడ్డది

ఇంతకన్నా నేను చేసుకోగల్గిన ప్రాయశ్చిత్తం వేరేలేదు అంటూ కడలి గర్భంలో తలదాచుకొన్నాడు రామారావు □

